ˈతి తీ్రవాలు, ఉత్తరాంగంలో దనిలు అతికోమలాలు. ఈ
చాలా సాధన చేయాలి.

ఉత్తరాంగం కనకాంగి స్వరాలు ఈ మేళంరాగం కాదు
వాది మయం. పూర్వాంగంలో రి, ఉత్తరాంగలో ని,
అంటే సాధారణ గాంధారమే, సాధారణగాంధారం,
ం వరుస స్వరాలు కనుకనే పాడటం కష్టం.ఉత్తరాంగంలో
ుశృతిరిషభమై వరుసగా శుద్ధధైవతం, చతుశృతిధైవతాన్ని
వివాదిరాగంలో సంగీతవిలువలు తక్కువ ఉంటాయి.
వివాదిత్వం అంటే ఆదీ అర్ధం.

యంలో ఈరాగానికి కలావతిఅని పేరు. మూర్ఛన
ˈదపమరిగమరిన రాగాంగం. సంపూర్ణం, షడ్జగ్రహం,
గును.

వ ఝంప వెంకటముఖి

ువతి ఆది దీక్షితర్
ామదీక్షితర్ ఇది మూర్ఛనకారకమేళం కాదు.

Acc no
20715

ఈ గ్రంధ ముద్రణకు శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము వారు
దయతో ధన సహాయము నొనర్చిరి.

వారికి నా కృతజ్ఞతా వందనములర్పించుకొనుచున్నాను.

ఇట్లు
బుధజన విధేయుడు:
నూకల చిన్నసత్యనారాయణ

మూడు భాగములు రూ 200-00
ప్రతులకు.

Phone No
Sangeeta Vidyasagara Sangeeta Sud...
Nokala Chinna Satyanarayana
SUNDARA ...
... NEW ...
SECUNDERABAD ...

దర్బారు.

దర్బారు 22వ మేళకర్త ఖరహరప్రియ జన్యం. ఉపాంగరాగం రక్తిరాగం, వీర రసప్రధానమైనరాగం పురుషరాగం.

స్వరస్థానములు సప, లు గాక, చరి, సాగా, శుమ, చద్రై, కైని.

స	.	రి	గ	.	మ	.	ప	.	ద	ని	.	స

మూర్ఛన

ఆరోహణ స రి మ ప ద ని సా

అవరోహణ స ని స ద ప మ రి గా రి స

దర్బారు, నాయకి రాగాలు కవల రాగాలు దర్బారు పురుషరాగం వీరరసం, నాయకి స్త్రీరాగం. కోమలంగా ఉండి, శృంగారరసప్రధానరాగం.

షాడవ, వక్ర సంపూర్ణరాగం, వర్జ్యరాగం. ఆరోహణయందు 'గ' లేదు. కర్ణాటక శుద్ధమైన రాగం.

నీనీదప గాగారిస అన్యప్రయోగాలు రాగరంజకాలు

నీనీదప । అనునప్పుడు దసదా దసదస దప,
గాగారి స అనునప్పుడు రిమరీ రిమరిమ రిస అని పలుకుతుంది

ఇందలి గాంధారాన్ని దర్బారు గాంధారం అంటారు. నిషాధాన్ని కూడా దర్బారు నిషాదం అనవచ్చు.

ఈ రెండు కంపిత గమకాలు, ఇంకొక విశేషం ఏమిటంటే గాగారిస అనునప్పుడు కంపిత గమకం రిషభ మధ్యమాలయందు ఒక నిర్దిష్టలయయందు కంపిస్తూ, గాంధార స్థానాన్ని తగలదు. అలాగే నిషాధంకూడా. అంటే గాంధారంలో గాంధారం గాని, రిషభంలో రిషభంగాని లేక పోయినా ఈకంపించినప్పుడు గాంధారనిషాధాల ఛాయలు, శ్రోతలకు తోచేటట్లు చేస్తాయి. (భ్రమనుకలుగచేస్తాయి) (illusion) నిజానికి గమకం

ముఖ్యం. స్వరం ప్రాతిపదికమాత్రమే. రాగస్వరూపం ముఖ్యం. గాంధార నిషాదాలు దీర్ఘాలుగా గమకంగా పైవిధంగా పాడక, ఖరహరప్రియలో లాగా లేక హిందోళలాగానూ, పాడితే దర్బారు రాగస్వరూపానికి భంగం చేకూరుతుంది. కర్ణాటకసంప్రదాయంలో ఇట్లాంటి విశేషాలు ప్రత్యేకాలు అనేకంగా ఉన్నాయి.

రాగాలాపన మొదలైన మనోధర్మసంగీత శాఖలు పాడటానికి అనుకూలమైన రాగం. ఎక్కువ సేపు బాగుండదు. తగుమాత్రంగా బాగుంటుంది. చిన్నరాగం అయినా ఆకర్షణ కలిగిన రాగం.

దర్బారురాగంలో తానవర్ణం దర్బారురాగానికి లక్షణ లక్ష్య రచన. దర్బారు వర్ణాన్ని పాడితే రాగం అవగాహన అవుతుంది.

జీవస్వరాలు గ,ని
వాదిస్వరాలు గ,ని
గ్రహన్యాసస్వరాలు స,రి,ప,ద,
గ నిలు గ్రహన్యాసాలు కావు.

ఈ రాగనిడివి మంద్రపంచమం నుండి తారపంచమం వరకు గలదు.
పధనిసరిమపదనిసరిమప ।

పమరిగాగారిస । నిసదపమరి । సాసారిసనిసదపదనిసా ।

ఉదయరాగం. అయిననూ ఎల్లవేళలా పాడవచ్చును.

సంక్షిప్తరాగలాపన

సా । రీపమరీగాగారిసరీసా । రిసనిసాప । ధనిసరీ । రీపమాదపమరీ। గాగారీసరీసా । రిసారీపమపా । మపదనిసాపా పదనీపా । దదపమ పపమరిగగరిస । రిసనిసా । రిమపదనీసా । సానిరిసనిస। దప । మపదనిసరీసానిసా । పాదనిసరీరీస్సరిగాగారిసరి। రిపమరీగాగారిసరిసా। రిసనిసదప । మపధనిసాపా । పదనీసపా మదపమరీ గాగారిసరీ । రిసనిసా పధనిసరీ। రిసనిసా।

రచనలు

1. ఆదితాళవర్ణం.
2. యోచన ఆది త్యాగరాజు
3. ముందువెనుక " "
4. రామభిరామ చాపు "

దివ్యమణి (జీవంతికా)

దివ్యమణి 48వ మేళం 8వవను చక్రంలో 6.వరాగం 'ష' ప్రస్తారం. సంపూర్ణం వివాదిరాగం.

స్వరస్థానాలు. స. ప, గాక, శురి. సాగా, ప్రమ, షద్వై, కాని.

స	రి	.	గ	.	.	మ	ప	.	.	ద	ని	స

పూర్వాంగం(సరిగమప) శుభపంతువరాళిస్వరాలు.

ఉత్తరాంగం లేక పదనిస నాటస్వరాలు.

ష ధై ఉండుటచేత ఇది వివాది రాగం అయింది.

పూర్వాంగం ఉత్తరాంగం స్వరాలు కలిపి పాడాలి. పదప । నిసరిగరిస । అని షద్వై, కా ని విడదీసి, పాడాలి.

వేంకటముఖి సంప్రదాయంలో ఈ రాగం 'జీవంతికా' రాగం, సంపూర్ణం, షడ్జ గ్రహం,

మూర్ఛన
ఆరోహణ స రి గ మ ప ద ని స
అవరోహణ స ని ప మ గ రి స
అవరోహణ యందు ధైవతం వర్జ్యం, ఎల్లప్పుడును గానము సేయదగును.

రచనలు
1.లక్ష్యగీతం క్షీరాబ్ధికన్యే త్రిపుట వేంకటముఖి.
2.కృతి · బృహదీశ కటేక్షణ. ముద్దుస్వామిదీక్షితర్.
3. సంచారి మర్త్య సుబ్బరాయదీక్షితర్

జన్యరాగ మూర్ఛనలు.

1. జీవంతిని - సమపదనిస । సనిపమగస
2. శుద్ధగాంధారి - సరిగమనిస । సనిదనిప మ రిస
3. అమృతపంచమం - సరిగమదనిస । సనిదమగరిస
4. ఆదిపంచమం - సరిపదనిస । సనిదనిపమగరిస
5. కుంతలదీపకము - సమపదనిస । సనిదనిపమగస.

దీపకం

దీపకం 51వ మేళకర్త కామవర్ధని జన్యం
ఆరోహణ- స గ మ ప ద ప స
అవరోహణ- స ని ద ని ప మ గ రి స

స్వరస్థానాలు స, ప, గాక, శురి, అంగా, ప్రమ, శుధై, కాని

స	రి	.	.	గ	.	మ	ప	ద	.	.	ని	స

ఉపాంగరాగం, అపూర్వరాగం వక్రజౌడవ వక్రసంపూర్ణం. ఈరాగం త్యాగరాజస్వామి వారి సృష్టియే. ఈరాగమున ఇతర వాగ్గేయకారుల రచనలు కనిపించుటలేదు.

'కళలనేర్చిన' అను త్యాగరాజువారి కృతి యందు గల సడకలు, ప్రయోగములను బట్టి, మూర్చనను బట్టియును రాగామును ఏర్పరచుకొని పాడవలెను. రాగము స్వరకల్పన మితముగా పాడవచ్చును.

సంక్షిప్తరాగాలాపన. :-

సా । సగమపామగరిసా । సనిదనీ పదపసా । గమపా । పదపపాసా ।
సనిదని । పదపపసా । సనిదనీ పదపమగమగా । పమగరీసా । సగమపా ।
దపసా । సాగామాపా । పామగరీసా । సనిదా । నిపా । మపదపదాపసా ।
సనిదానీపా । పమగమగరిస । సనిదనీపా । దపసా । .

రచన

కళలనేర్చిన ఆది త్యాగరాజస్వామి.

ద్విజావంతి

ద్విజావంతి 28వ మేళకర్త హరికాంభోజి జన్యం.
ఆరో ని॒ రి గ మ ప ద ని స
అవ సఀ ని ద ని ద ప మ గ రి గ రి స ని॒ ద॒ ప॒ రి స

స్వరస్థానాలు స,ప,గాక, చరి, అంగా శుమ, చద్రై, కైని, (సాగాఅన్యస్వరం)

స	.	రి	గ	గ	మ	. .	ప	.	ద	ని	.	స

భాషాంగరాగం, అపూర్వరాగం, ఔత్తరాహికరాగం. దేశీరాగం. దీక్షితర్ ఈరాగాన్ని హిందూస్థానీ సంగీతం నుండి కకర్ణాటకసంగీతంలోకి కి చొప్పించారు ఈరాగంలో త్యాగరాజస్వామి గాని, శ్యామశాస్త్రి వారు గాని రచనలు చేయలేదని తెలుస్తూంది.

ఆధునిక యుగంలో ద్విజావంతిరాగం కర్ణాటక సంగీతంలో ఒకభాగంగా అయి కర్ణాటకరాగం అయింది. ఈ ద్విజావంతి రాగాన్ని ఔత్తరాహిక సంగీత విద్వాంసులు "జైజైవంతి" అని వాడతారు. మనోధర్మసంగీత శాఖలు విజృంభించి, ఎక్కువసేపు పాడటానికి వీలులేదు. చిన్నరాగం. ఈవిధమైనరాగాలు వాటియందుండు ప్రసిద్ధమైన, రసవంతమైన కృతులమీద ఆధారపడి, వాటిద్వారా ప్రకాశిస్తో ఉంటాయి. అన్యస్వరమైన సాధారణగాంధారం మూర్ఛనలోనే ఉంది. ఆస్వరమే జీవస్వరం.

సంక్షిప్తరాగాలాపన.

సా । రిగమపమగమాగరీగారిసా । ససనిద్ప । రీ । రిరిగాసా । సానిధనిరీ ।
రిగమగారీ । రిగాస । రిగమపా । రీగమాదపపా । మానిదానీసా ।
సనిదపరీరీ । రిగమగారిరీ । రిగాసా । సానినిదప । రీ;; సా । రిగమాగగారి
రిగారీసా । సారిస నీదాదపా । పాదపమగగారరీ । రిగమప మగమగ రీగారిసాని ।
దనిరీ । రిగారీసా ।

రచనలు

చేత శ్రీబాలకృష్ణం రూపకం దీక్షితర్
అఖిలాండేశ్వరి ఆది దీక్షితర్

దుందుభి

దుందుభి 48వ మేళకర్త దివ్యమణి జన్యం
ఆరోహణ స రి గ మ ప ద ని సే
అవరోహణ సే ని ప మ గ రి స

స్వరస్థానాలు స.ప,గాక, శురి, సాగా, ప్రమ, షద్రై, కాని

స	రి	.	గ	.	.	మ	ప	.	.	ద	ని	స

ఉపాంగరాగం అపూర్వరాగం. ష ద్రై ఉంది కనుక, వివాదిరాగం. సంపూర్ణ జౌడవ రాగం.

ఈ రాగమునందు ఇతర వాగ్గేయ కారులరచనలు కాన వచ్చుట లేదు. ఈ రాగము త్యాగరాజస్వామి వారి సృష్టియే కావచ్చును.

సంక్షిప్తరాగాలాపన :—

స్తా । సరిగారిసనిప । ధనిసా । నిరిగారి । గమపా । దపమ
పదనిసనిసపమగారిగమపాదప పమగారిసా । సనిగారి । గమపా । గమపదనిసా ।
పదనిసారి । సరిగామాగారిసాసనిపదనిసా । నిపమ । పాదపమపాదనిపా ।
మపదనిసారిస సా నిపా । దదపామ । గా గమపదపమగారి రిసాసాని సారిససనిపా ।
పధనీసా । సనిసరీగారిసా । .

'ను జూచే కులశీలుల ఆది త్యాగయ్య.

దేవక్రియ

దేవక్రియ 22 ఖరహరప్రియ జన్యం.

మూర్ఛన
ఆరోహణ-స రి గ రి మ ప ద ప ని సం
అవరోహణ-సం ని ద ని ప మ గ రి స

స్వరస్థానాలు స.ప, గాక, చర్శి, సాగా, శుమ, చధై, కైని.

స	.	రి	గ	.	మ	.	ప	.	ద	ని	.	సం

ఉపాంగరాగం అపూర్వరాగం ఉభయవక్ర సంపూర్ణరాగం. ఈరాగం త్యాగరాజస్వామి వారు సృష్టించిన శతరాగ రత్నమాలికలో ఒకటి.

ఈ దేవక్రియ పేరుతో వేంకటమఖివారి సంప్రదాయంలో ఇంకొక రాగం ఉంది ఆ రాగం శుద్ధసావేరి. వేంకటముఖి వారి సంప్రదాయంలోనే శుద్ధసావేరి అని మరి యొక రాగం కలదు. మూర్ఛన సరిమపదన /సదపమరిస. కాని రిషభధైవతాలు శుద్ధాలుగా ఉంటాయి.

గ్రహస్వరాలు స

వాదిస్వరాలు స, ప, మ, రి, గ, ద, ని

జీవస్వరాలు అన్నిస్వరాలు జీవస్వరాలే,

వక్రం కనుక రాగం, స్వరకల్పన, కష్టం.

రచన
చిన్ననాటిమాట మరచితివో ఆది త్యాగయ్య.

దేవమనోహరి

దేవమనోహరి 28వ మేళకర్త హరికాంభోజి జన్యం

మూర్ఛన
ఆరోహణ - స రి మ ప ద ని సా
అవరోహణ-స ని ద ని ప మ రి సా

స్వరస్థానాలు స, ప, గాక, చరి, శుమ, చధై, కైని.

స	.	రి	.	.	మ	.	ప	.	ద	ని	.	స

ఉపాంగం, వర్జ్యరాగం ఆరోహణలోనూ అవరోహణలోనూ 'గ' లేదు. షాడవ వక్ర షాడవం

వాది స

సంవాదులు స - ప ; రి - ప ; రి - ద ; మ - ని ; మ - స ; ప-స ;

జీవస్వరాలు స,మ,ని.

గ్రహ న్యాసాదులు, స,రి,మ,ప,ద,ని. శృంగార రసప్రధానమైనది, రక్తిరాగం చిన్నరాగం. రాగం మొదలైన మనోధర్మ సంగీతరీతులు పాడవచ్చు. ఉప ముఖ్య రాగంగా పాడవచ్చు. రక్తిరాగాల్లో రెండవతరహాకి చెందినది. ఎక్కువ సేపు పాడటం ఉచితంకాదు.

మూర్ఛనని బట్టి - కృతిని బట్టి రాగమును పాడవచ్చు.
రచనలు
1. పలుకవదేమిరా ఆది త్యాగయ్య
2. నీకేల నాయెడ " "
3. ఎవరికై అవతార. చాపు "

దేవగాంధారి

దేవగాంధారి **29**వ మేళకర్త ధీరశంకరాభరణం జన్యం. భాషాంగరాగం కైశికనిషాదం అన్యస్వరం వీరరసప్రధానమైనరాగం.

మూర్ఛన
ఆరోహణ - స రి మ ప ద స - ఔడవం
అవరోహణ -1. స ని ద నీ ద ప మా గా రీ స పక్రసంపూర్ణం
2. స ని ద ప మ గ రి స

స	.	రి	.	గ	మ	.	ప	.	ద	న	ని	స	

స్వరస్థానములు స,ప,గాక చరి, అంగా, శుమ, చధై, కాని. కైశికనిషాదం అన్యస్వరం.

దనీదప అనేప్రయోగంలో కైశికనిషాధం వస్తుంది.

వర్జ్యరాగం. అరోహణలో గ,ని, లేవు అపురూపరాగం.

అవరోహణలో వక్రసంపూర్ణం. ఔడవ వక్రసంపూర్ణం, నిర్దుష్టమైన రూపం గల రాగం.

దేవగాంధారి, ఆరభి, కవల రాగాలు (Twins)

వాది స్వరాలు స, ప

సంవాదులు. స-ప ; స-మ ; రి-ద ; గ-ని ;
మ -ని ; ప -సే ;మ-సే ; గ -ద ;

జీవస్వరాలు - అంశస్వరాలు	రి, గ, మ, ని

గ్రహన్యాసస్వరాలు స, రి, ప

గ, మ, ద, ని,లు గ్రహన్యాసస్వరాలు కావు.

విశేషప్రయోగాలు. రీరీ గామప మగగారిరీస

రిమాగమాగగారిరీ,స

దనిసారిస నిసాని దనీదపా

నిదపమదా దనిసారిసనీసని దానిద పదనీసని దానిద పాదప.

సంక్షిప్తరాగాలాపన.

రీరీరీరీ రిమాగమాగగారీరీస । సారిగసారిగరీగరిసనిధా । ధనిసరీ । మపదా । నిసరీ । గమాగగారీరిసా । సారిగాసరిగరీగ రిసపా దనిసారిస నిసాని ద నీదపా । పాదనిద మపదప పదనిద దపదప పమపమ మరిమరి రిసరిసధా

రిసా రీరీపామపా పాపా । పానిదనీదదాపా । నిదపమమదా ;; । నిదపమగరీ । ( ) । మాగగారిరీసా । సారిగా సారిగరీగరిసని దా । దనీదాపా పాదప మా ,;;స । సారీ ;; గామపమాగగారీరీస సారిగాసా । సారిగరిసనిదా రీదాసా ।

రచనలు

1. క్షీరసాగరశయన ఆది త్యాగరాజు
2. సీతావర సంగీతజ్ఞానము ఆది త్యాగరాజు
. క్షితిజారమణం ఆది దీక్షితర్
. కరుణాసముద్రా ఆది త్యాగరాజు.
. కొలువైయున్నడే ఆది త్యాగరాజు.

దేవామృతవర్షిణి

దేవామృతవర్షిణి 22 వ మేళకర్త ఖరహరప్రియజన్యం

మూర్ఛన

ఆరోహణ స రి గ మ ని ద ని స (సరిగమనిదనిపదనిస)

అవరోహణ సని ద ప మ గ రి స

స్వరస్థానాలు స, ప, గాక, చరి, సాగా శుమ; చద్వై, కైని.

స		రి	గ	.	మ	.	ప	.	ద	ని	.	స

ఉపాంగరాగం (వక్రసంపూర్ణం) వక్రషాడవ సంపూర్ణం. ఈరాగానికి ఖరహరప్రియకి చాలా సూక్ష్మమైన భేదం. నిదనిసా అనే వక్రప్రయోగం ఈరాగానికి ఉంది. సంపూర్ణరాగం అయిన ఖరహరప్రియలో కూడా ఇట్లాంటి వక్రాలు వేయటం ఉచితమే. అయితే ఈరాగంలో ఈ వక్రం వేసితీరాలి. రాగాలాపన మొదలైనవి ఈ రాగంలో వీలు లేదు. పదనిస, పదనీదనిసానిసా అనేవి విశేషప్రయోగాలు.

వాది స

సంవాదులు స - మ; రి - ద; గ - ని; మ - స;ప - స.

జీవస్వరాలు స,మ,ప,ని

గ్రహన్యాసాదులు: స, రి, మ, ప, ద.

రాగాలాపనకు, స్వరకల్పన నెరవు మొదలైన వాటికి ఉచితమైనరాగం కాదు. ఈ రాగం త్యాగరాజ-వారి సృష్టి

ఎవరని నిర్ణయించేదిరా ఆది త్యాగరాజు.

ధవళాంబరి (ధవళాంగ)

ధవళాంబరి 49వ మేళం. 9వ బ్రహ్మ చక్రంలో 1వరాగం 'ప' ప్రస్తారం సంపూర్ణం, వివాది. 'శుని' ఉంది కనుక వివాది.

స్వరస్థానాలు న,ష,గాక, శురి, అంగా, ప్రమ, శుధై, శుని

స	రి	.	.	గ	.	మ	ప	ద	. ని	.	.	స

పూర్వాంగం కామవర్ధని స్వరాలు, ఉత్తరాంగం కనకాంగి స్వరాలు.

గమపదపామగరిగా । మపదపదా । సనిసరిగాగారిగారిసా। నినిసరిసనిసరిసనిసా। దపమగ మగారిసానిసా ।

పూర్వాంగం ఉత్తరాంగం కలుపుతో, పాడాలి. ద,ని లను విడ దీసిగాని, దీర్ఘాలుగాగాని పాడాలి.

వేంకటమఖి సంప్రదాయంలో ఈరాగం 'ధవళాంగ'రాగాంగం సంపూర్ణం షడ్జగ్రహం. ఆరోహణ యందు నిషాధం వర్జ్యం, ఎల్లప్పుడును గానం చేయదగును.

మూర్ఛన సరిగమపదసా । సనిదపమగరిస

చనలు

.లక్ష్యగీతం - రాధాశుభగుణగణ, త్రిపుట వేంకటముఖి.

..కృతి - శృంగారాదినవరసాంబా - ఖండ ఏక, ముద్దుస్వామిదీక్షితర్

3.సంచారి మత్య - సుబ్బరాయదీక్షితర్.

జన్యరాగమూర్ఛనలు

' ధవళాంగి సమగమపదనిదస । సనిదపమగరిస

. భిన్నహేరాళి సమపదనిదస । సనిదపమగరిస

3. దేవగిరి సరిమపదస । సనిదపమగరిగస

4. ధర్మాణి సరిగమదనిస । సనిదమగరిస

5. ఛాయామారువ సగరిగమదనిదస । సదనిపమగరిస

6. ధీరస్వరూపిణి సరిగమపదనిస । సదనిదపమగస

7. దేవాభరణం సగరిగమదనిస సనిదనిపమగరిస

8. నవరసచంద్రిక సరిగమదనిస | సదపగరిస

9. నవరస ఆంధాళి సగరిగమపదస | సదపమగరిగస

10. స్వరాభరణం సగమపదనిస | సనిదపమస.

ధన్యాసి

ధన్యాసి 8వ మేళకర్త హనుమత్తోడి జన్యం ఉపాంగం

మూర్ఛన

ఆరోహణ స గ మ ప ని స

అవరోహణ స ని ద ప మ గ రి స

వర్జ్యరాగం, ఆరోహణలో రి,ధ, లు లేవు ఔడవసంపూర్ణం కరుణ, భక్తి శాంతి రసప్రధానమైనది. ఎల్లప్పుడు పాడవచ్చు.న్చు.

ఉదయం శ్రేష్టం స్వరస్థానాలు స,ప,లు గాక శుద్ధరిషభం, సాధారణ గాంధారం శుద్ధదైవతం,కైశికనిషాధం

స	రి	.	గ	.	మ	.	ప	ద	.	ని	.	స

గమకంగా మూర్ఛన

ఆరోహణ సా గమగా మ పా పాసనీసనీ సా
సా గా మ పా నీ సా

అవరోహణ స సని పధ ప మ మగ సరి సా
స ని ద ప మ గ రి స

వాది స్వరాలు స,ప

సంవాదులు స-ప; స-మ; గ-ని; మ - ని; మ-స; ప-స; రి-ద; గ - ద;

జీవస్వరాలు అన్నీ జీవస్వరాలే

గ్రహన్యాసస్వరాలు స, గ, మ, ప, ని
రి, ద, లు గ్రహన్యాసాలుకావు.

అరుదుగా రి, ద లతో మధ్యమదురితకాలాల్లో సంగతి ప్రారంభించవచ్చును.; కాని న్యాసంఎప్పుడూ చేయకూడదు.

నాజూకైన రాగం నిర్దుష్టమైన రూపం, రసం, కలిగినరాగం. రాగంమూడుస్థాయిల్లో మంద్ర , మధ్య, తారస్థాయిల్లో విళంబ, మధ్య, ద్రుతలయల్లో చక్కగా రాణించే రాగం. సర్వ స్వరగమక, వరీక, రక్తిరాగం. భక్తిరసమైన పద్య ,శ్లోకపఠనానికి అనుకూలమైన రాగం కర్ణాటక శైలిలో ప్రత్యేకత కలిగినరాగం. కర్ణాటక శైలిని ప్రస్ఫుటించేరాగం. హనుమత్తోడి జన్యరాగాల్లో ముఖ్యమైనది. తోడి కుటుంబంలో రెండవ స్థానం కలిగినది ఉపముఖ్యరాగంగానూ, సందర్భాన్ని, విద్వాంసుని ప్రతిభని బట్టి ముఖ్య రాగంగాను కచ్చేరీలో పాడటానికి అవకాశం (scope) ఉన్నరాగం, ధన్యాసి. దీనిని విన్న తరువాత "ధన్యోస్మి" అనుకునేంత తృప్తిని ఇస్తుంది. రాగాలాపన, నెరవు స్వరకల్పన, తానం, పల్లవి బాగా పాడటానికి వీలున్నరాగం. పెద్దరాగాల్లో లెక్కపెట్టతగ్గది.

పనిసదాప స్గమరీస నిససససనిప పనినిపామగా సరినిసపా ఇవి అపూర్వ ప్రయోగాలు.

రంజక ప్రయోగసహితక సంక్షిప్తరాగాలాపన.

స్గాగాపమగారిస్గాస్గారినిస్గాప్గాప్గాసానిసా । స్గమపామగా । మగాగారీరీస్గా । స్గమపామగా । గమపదాప । పమగా । గమపనీనీ । నీసదాప । పాసనిసా । పనిసారి సససనినీపనిసా । పనిసగరీస । సినిసదాప । పనిసామగరీసా । సనిసాగమరీసా । పనిసరిసానినిసనీప । పనిపమగా । గమపనిసాగరిరిసాని దపమగా । గమపనీనిసగరిరిసానిదపమగా । గమపనీసదాపమగా గమపనిదాపమగా పమగారిస్గా । స్గారినిస్గాస్గాస్ననిస్గా ।

రచనలు

1. శ్యామసుందరాంగ రూపకం త్యాగరాజు.
2. సంగీతజ్ఞానము ఆది "
3. నీచిత్తమునిర్మలమని చాపు "
4. మీనలోచనా చాపు శ్యామశాస్త్రి.

ధర్మవతి (ధామవతి)

ధర్మవతి 59వ మేళరాగం, 10యవదిశిచక్రంలో 5వరాగం. 'మ' ప్రస్తారం రాగాంగం సంపూర్ణం, సువాది.

స్వరస్థానాలు స,ప,గాక, చరి, సాగా, ప్రమ, చద్రై, కాని

స	.	రి	గ	.	.	మ	ప	.	ద	ని	స

గ్రహం,వాది స.

సంవాదులు స-ప; రి-ప; రి-ద; మ ని; ప-స;

అన్నిగ్రహన్యాన స్వరాలే

ఈ మేళం రాగదశకుచేరుకుంటున్నది. ఈరాగం లో రెండు మూడు కృతులు ప్రచారంలోకి రావడంమూలంగా ఈరాగం ఒక రూపం సంతరించుకుంటున్నది.

పూర్వ ఉత్తరాంగ స్వరాలను కలుపుతూ దీర్ఘస్వర సమాసాలను పాడితే శ్రావ్యంగా ఉంటుంది. ఈరాగ రూపం కూడా తీసుకురావచ్చు. ఈరాగం చాలా 'అందంగా' క్రొత్తగా, వయ్యారంగా ఉంటుంది. కర్ణాటకబాణిలోని రంజని, మధువంతి అనే హిందుస్థానీరాగం ఈరాగ జన్యాలే.

ఈ రాగం 'రి' గ్రహంచేస్తే 16వ మేళం చక్రవాకం వస్తుంది.
'ప' " " 27వ " సరసాంగి "

వేంకటమఖి సంప్రదాయంలో ఈరాగం 'ధామవతి' రాగం , షడ్జగ్రహం, సంపూర్ణం ఎల్లప్పుడుగానముసేయదగును. సగరిగమప, దపమపద సదాగరిస సదపమపగరిస అనునవి విశేషప్రయోగాలు.

రచనలు

1.లక్ష్యగీతం - హిమగిరీంద్రాత్మజే ఝంప. -వెంకటముఖి.

2.కృతి - పరంధామవతీజయతి త్రిసవికక దీక్షితర్

3.సంచారి - రూపకం, -సుబ్బరాయదీక్షితర్

4.భజనసేయరాదా - రూపకం -వాసుదేవాచారి.

ఇందు జన్యరాగములు

1.	ధౌమ్యరాగము	సరిగమపదస్ఁ ।	స్ఁనిదపమగరిస
2.	రంజని	సరిగమదస్ఁ ।	స్ఁనిదమగసరిస
3.	విజయశ్రీకంఠి	సగమపస్ఁ ।	స్ఁనిదమగరిస
4.	విజయనాగరి	సరిగమపదస్ఁ ।	స్ఁదపమగరిస

ధాతువర్ధని (ధౌతపంచమరాగం)

ధాతువర్ధని 69వ మేళం 12వ ఆదిత్య చక్రము నందు 3వరాగం 'గో' ప్రస్థారం వివాదిరాగం, సంపూర్ణం.

స్వరస్థానాలు స,ప,గాక, షరి, అంగా, ప్రమ, శుద్ధై, కాని.

స	.	.	రి	గ	.	మ	ప	ద	.	.	ని	స

పూర్వాంగంలో షట్శ్రుతి రిషభం ఉందిగాన ఇదివివాదిరాగం. ఉత్తరాంగంలో మయామాళవగౌళ స్వరాలు ఉన్నాయి.

సరీగామపమగారీస్రా । గారిగామపా । పదని సారీసా సనిదపమ । గమగా । రీగారీ । సారీసా । సానిదపా । పదనిసరీసా । గారి గా । మపదపమగా । రీగామపా । పదనిస రీరీసా । నిసనిదపమగా రిగారిసాసా నిదపదనీదనీసరీసా

ఈ ప్రయోగాలు పాడాలి.

వేంకటమఖి సంప్రదాయంలో ఈరాగం "ధౌతపంచమం"

మూర్ఛన సరిగమపదనిస సనిదపమరిగాస

రాగాంగం, సంపూర్ణం, షడ్జగ్రహం. అవరోహణయందు రిషభంవక్రం. అన్నివేళల గానము సేయదగును.

ఇందు, మ ప ద సా, నిపనిసా, సనిపమప, దపమపరిగసా అను ప్రయోగములు కలవు.

రచనలు

1.లక్ష్యగీతం - రుద్రతురూర-ధృవ-వెంకటమఖి.

2.కృతి -మాతంగీమరకతాంగి – సుబ్బరామదీక్షితర్

3.సంచారి –రూపకం _ సుబ్బరాయదీక్షితర్.

ఈరాగనిషాధమును గ్రహముచేసిన 13వమేళం గాయకప్రియవచ్చును.

ఇందు జన్యరాగమూర్ఛనలు

1.ధౌతపంచమము సరిగమపనిపస । సనిదనిపమరిగమరిస

2.కుంతలసింహారవము సరిమపమదనిస । సదపమరిస.

ధీరశంకరాభరణం

ధీరశంకరాభరణం 29 వ మేళకర్తరాగం 5 వ బాణచక్రం 5 వ రాగం, షు ప్రస్థారం, సంపూర్ణం.

స్వరస్థానాలు స, ప, గాక, చరి, అంగా, శుమ, చద్రై, కాని

స	.	రి	.	గ	మ	.	ప	.	ద	.	ని	స

ధీర అనేపదం శంకరాభరణానికి చేర్చి 72 వ మేళకర్త పధకానికి సరిపోయేటట్లుగా చేసేరు కాని ఇది శంకరాభరణమే ఇది మూర్ఛన అదిరాగం ధీరశంకరాభరణం మూర్ఛన, శంకరాభరణంరాగం ధీర అను పదం చేర్చటంతో మేళసంఖ్యచక్రం, ప్రస్థారం తెలుస్తాయి. శంకరాభరణం గూర్చి విపులంగా ప్రసిద్ధరాగాలలో ఉన్నది.

ధీర శంకరాభరణంలో అనేక జన్యాలు ఉన్నాయి. ఇది కూడా సర్వస్వర మూర్ఛన కారకమేళం.

శంకరాభరణ రాగలక్షణంలో మూర్ఛనలు ఈయడం జరిగింది.

వెంకటమఖి సంప్రదాయంలో కూడా ఈరాగాన్ని ధీరశంకరాభరణం అంటారు

రచనలు

1. -లక్ష్యగీతం రిపుబలఖండనురే మఠ్య వెంకటముఖి
2. కృతి సదాశివముపాస్మహే ఆది దీక్షితర్
3. "అక్షయలింగలిభో — మిశ్రేక"
4. "శ్రీదక్షిణామూర్తి — ఝంప"
5. "నాగలింగంది" — ఆది
6. "శ్రీకమలాంబికయా రూపకం"
7. "శంకరాచార్యం ఆది సుబ్బరాయ దీక్షితర్
8. "మహాశక్తి రూపకం"
9. అష్టాంగయోగ ఆది ఎట్టప్పమహరాజు
10. శారదే సద్వాసయే తిసఏక కృష్ణస్వామి అయ్యర్

11. శంకరాభరణ ఏక" కృష్ణస్వామి అయ్యర్
12. శంభోజగదీశ ఆది రామస్వామిదీక్షితర్
13. వాహనావల్లీమణావా ఆది ఎట్టపురం రామదాసు
14. తాన వర్ణం ఆట
15. సంచారి రగణమఠ్యతాళం - సుబ్బరాయదీక్షితర్.

ధీరశంకరాభరణ రాగంలో జన్యరాగాలు వాటి మూర్ఛనలు

1. కేదారము సమగమపనిస । సనిపమగమదమగరిస
2. ఆహిరినాట సమగమపదనిస । సనిపదనిపగమగస
3. మాహుం సరిగరిమపని । దపమగరిస
4. కోలాహలము సపమగమపదనిస । సనిదపమగరిస
5. జనరంజని సరిగమపదపనిస । సదపమరిస
6. బ్యాగు (బేహగ్) సగమపనిదనిస । సనిదపమగరిస
7. హంసధ్వని సరిగపనిస । సనిపగరిస
8. పూర్ణచంద్రిక సరిగమపదపస । సనిపదపమగమరిస
9. దేవగాంధరి సరిమపదస । సనిదపమగరిస
10. ఆరభి సరిమపదస । సనిదపమగరిస
11. నవరోజు సదనిసరిగమప । మగరిసనిదప
12. అఠాణా సరిమపనిస । సనిదపమగరిస
13. జులావు పనిసరిగమప । మగరిసనిపని
14. కన్నడ గరిసరిగమపమదనిస । సనిసదపమపగమరిస
15. బిలహరి సరిగపదస । సనిదపమగరిస
16. శుద్ధసావేరి సరిమపదస । సదపమరిస
17. నాగధ్వని సరిసమగమపనిదమపనినిస । సనిదనిపమగస

18. శుద్ధవసంతం సరిగమపనిస । సనిపమగరిస

19. ధీరమతి సగరిగమపమనిదస । సనిపదసపమగరిస

20. బేగడ సగరిగమపదనిదపస । సనిదపమగరిస

21. వివర్ధని సరిమపస । సనిదపనిదమగరిస

22. సింధురాగం సరిగరిమపస । సనిదపనిదమగరిస

23. పూర్వగౌళ సరిమగరిమపనిదనిస । సనిదపమగరిస

24. శుంభక్రియ సగరిమపనిస । సనిపనిమగరిస

25. గౌతమల్లారు సరిమపదస । సనిదమగరిస

26. గరుడధ్వని సరిగమపదనిస । సదపగరిస

ధేనుక

ధేనుక 72 వ మేళకర్తల పధకంలో 9 వ రాగం, 2 వ నేత్రచక్రం 'గో'ప్రస్థ

స్వరస్థానాలు స,ర,గి,మ,ప,ద,ను. స, ప,గాక, శురి, సాగా, శుమ, శుద్రై, కాని

స	రి	.	గ	.	మ	.	ప	ద	.	.	ని	స

తోడికి కాకలినిషాదం

పూర్వాంగం తోడి ఉత్తరాంగం మాయమాళవగౌళ

అనుకుంబ పాడటం సులభం

నిర్దుష్టరూపం కలిగినరాగం ఈ మేళాన్ని రాగంగాప్రసిద్ధికి తెచ్చిన ఫ త్యాగరాజస్వామి వారిదే.

ఈరాగంలో గల సాధారణ గాంధారాన్ని గమకం లేకుండా పాడటం సంప్రదా అయింది. అలాగైతే ధేనుక రూపాన్ని తీసుకురావచ్చు. పూర్వాంగస్వరాలు ఉత్తరాం రాలు కలిపి సంగతులుగా పాడితే ధేనుక ప్రత్యేకరూపం వస్తుంది. లేకపోతే ఆ తోడి పాడుతో కాకలినిషాధం పాడుతోన్నట్లు ఉంటుంది.

గమపదనిదప। గారిసనీదప। పమగారిసనిధా।

సరిసనిదపమగా। పదనీదపమగారిస।

ఈ ప్రకారం పొడవుగా ఉండే స్వరసముదాయాలు పాడితే శ్రోతలలో రాగం గురి సందేహాలు రావు. రాగం ప్రతిపాదన జరుగుతుంది.

జీవస్వరాలు గ, ని,

వాదిస స.

సంవాదులు స- మ; స - ప; రి - ద;

ఈ రాగాన్ని (మేళాన్ని) వెంకటమఖివారి సంప్రదాయంలో ధునిభిన్నషడ్జం అంట

రచనలు

1. గీతం రసికకుశలవ ఝంప వెంకటమఖి
2. తానం వెంకటమఖి

3. కీర్తన శ్రీగురుగుహమూర్తికి నేశిష్యుడైయున్నానురా త్రిసేక పొన్నయ్యా.

4. సంచారి మత్య సుబ్బరాయదీక్షితర్

5. తెలియలేదు రామ ఆది త్యాగరాజు

ఇందు జన్యాలు

1. శోకవరాళి సగమనిదపమగరిస

2. టక్క - సగమపమదనిస - సనిదపమగరిస

3. మోహననాట సగామపదపమపనిసా సనిపదపమగస

4. భూపాలం సరిగమపదస సదపగరిస (వేంకటమఖి సంప్రదాయ ప్రదర్శని)

5. ఉదయరవిచంద్రిక సగమపనిస సనిపమగస సం" సం" ప్ర"

ఇది మూర్ఛన కారకు రాగము

ఈరాగం రిషభగ్రహం చేస్తే 66 వ మేళం చిత్రాంబరి

" మధ్యమం " 55 వ షణ్ముఖప్రియ

" ధైవతం " 35 వ రాగం శూలిని, వస్తాయి.

నఠభైరవి (నారీరీతిగౌళ)

నఠభైరవి 20వ మేళరాగం. 4వ వేద చక్రంలో 2వ రాగం, శ్రీప్రస్తారం. సంపూ
'ర్ణం.

స్వరస్థానాలు స,ప,గాక, చరి, సాగా, శుమ, శుద్దైకైని.

స	.	రి	గ	.	మ	.	ప	ద	.	ని	.	స

వివాదిస్వరాలు లేని రాగాలను సువాది రాగాలనవచ్చు. ఇది సువాదిరాగం.

ఈరాగం భైరవి యొక్క జనకరాగం. మూర్ఛన కారక మేళరాగం.

స . రిగ . మ . పద . ని . స. నఠభైరవి.
ని . సరి . గ . మమ . ద . ని చ్యుతపంచమతోడి
ద . నిస . రి . గమ .. ప.ద శంకరాభరణం
ప . దని . స . రిగ . మ . ప ఖరహరప్రియ.
మ . పద . ని .సరి . గ . మ తోడి.
గ . మప . ద.ని స.రి . గ కళ్యాణి
రి. గమ . ప . దని . స.రి హరికాంభోజి

ఈరాగంలో కొన్ని కృతులు ఉండటంచేతనూ సువాదిరాగం అవటంచేతను ఈ
గం రాగదశను చాలావరకు చేరుకొన్నది. చాల అందమైన సుకుమారమైనరాగం .

గ్రహన్యాసం స, అన్నిస్వరాలు గ్రహన్యాసస్వరాలే.

వాదిస్వరం స,

సంవాదులు స-మ; స-ప; రి-ప; గ-ద; గ-ని; మ-ని; మ-స;
ప-స;

ఈమేళంలో అనేక జన్యరాగాలు ఉన్నాయి. సంవాదులు ఎక్కువగా ఉండటం
సంగీతవిలువలు సహజంగా అధికంగా ఉన్నరాగం. ప్రపంచసంగీత రీతులలో

ఎక్కువగా వాడేరాగాల్లో ఇది ముఖ్యమైనది.

ఈ రాగం గమకయుక్తంగానూ బాగుంటుంది.

గమకంలేకపోయినా శ్రావ్యంగానే ఉంటుంది.

సంక్షిప్తరాగాలాపన

స్సారిగమపదనీదపా। మగరీ। సనిదనిదనిసా। రిగపమగరిసా। రిగమా। పదనీ దదా పా। పాదపమాగారీ। గమపదనీదాపా। దపమపదనీ। దపమా। పదనిసా। దనిసా నిసరినీదపమగరిగస। నిదపా। పదనిసరిగమాపదనిసా। పదనిసరీ గారీ గరిసనిదానిసరిగమాగారీ। గరిసనిసా। ననిదపపదనీదపమా। మపదమ పమగరీ గరిసనిదదనిదనిసా।

వేంకటముఖి సంప్రదాయంలో ఈరాగం పేరు 'నారీరీతిగౌళ' మూర్ఛన సారిగామనిదపనినిసా సనినీదమాగగరిస. రాగాంగం సంపూర్ణం, నిషాధగ్రహం అరోహణయందు ధైవతం వర్జ్యం ఘనరాగం సా.యంకాలము గానము సేయదగును. ఈ రీతిగౌళరాగమునకు నీ, సా, గ, గా, మా, జీవస్వరాలు న్యాసస్వరములు రచనలు

1. లక్ష్యగీతం ఈశ్వరీలక్కుమా గీర్వాణి ఝంప వేంకటముఖి.
2. చిట్టతానము.
3. శ్రీనీలోత్పలనాయికే రూపకం దీక్షితర్
4. సంచారి మత్య సుబ్బరాయదీక్షితర్.

ఈపైరచనలు రీతిగౌళరాగమునందు ఉన్నవి. ఆధునిక కాలములో రీతి ఖరహరప్రియ నందు 'నారీరీతిగౌళ' అసంపూర్ణమేళ మేగాక శుద్ధధైవతము గమనార్హము.

ఇందు జన్యరాగాములు

1. అమృతవాహిని సరిమపదనిస | సనిదమగరిస
2. అభేరి సగమపనిస | సనిదపమగరిస
3. ఆనందభైరవి సగరిగమపదపనిస | సనిదపమగరిస
4. ఇందు ఘంటారవము సగమపదపని | దపమగరిసని
5. ఉదయరవిచంద్రిక సగమపనిస | సనిపమగస
6. కమాలాతరంగిణి సరిగమపదనిస | సనిదపమరిస
7. కన్నడ సగమపదస | సనిదమగస. జన్యరాగాలు.
8. కనకవసంతం సగమపనిదస | సనిదపమగరిస
9. కోకిలవరాళి సరిగరిమపదనిదస సదనిదపమరిగరిస
10. ఘంటారవము సరిసగమపనిస | సనిదపమగరిస
11. చాపఘంటారవము సగామపనీ | దమాగరిసని
12. జింగ్లా సరిగమపదనిదసప | సనిదపమగరిస
13. దేవక్రియ సరిగమనిదని | పదమగరిసని
14. నారాయణదేశాక్షి సరిగమపదని | నిదపమగరిసని
16. నీలవేణి సరిగమపదనిదస | సదపమగరిస
17. పూర్వభైరవి సరిగమపనిదనిస | సనిదపమగరిస
18. పూర్ణషడ్జమం సపమపదపస | సనిదమగరిసా
19. భైరవి సరిగమనిదనిస | సనిదమగరిస
20. భువనగాంధారి సరిమపనిస | సనిదపమగస
21. మాంజి సరిగమపదనిస | సనిదపమగారిస
22. మార్గహిందోళం సరిగమపదనిస | సనిదపమగస
23. రాజరాజేశ్వరి సరిమపదస | సనిదపమగరిస
24. రీతిగౌళ సగరిగమనిదమనినిస | సనిదమగమపమగరిస
25. శుద్ధదేశి సరిమపదనిస | సనిదపమగరిస
26. శుద్ధసాళవి సగమపనిస | సనిపమరిస
27. సారమతి సరిగమపదనిస | సనిదమగసరిస

28. సారంగకాపి సరిపమరిపరిమపనిస | సనిదపమగరిస
29. హిందోళవసంతం. సగమపదనిదస | సనిదపమగదమ
30. హిందోళం సమగమదనిస | సనిదమగస.

నభోమణి

నభోమణి 40వ మేళకర్త నవనీతము జన్యం

ఆరోహణ సగరిగమపస

అవరోహణ సనిదపమగరిస

స్వరస్థానాలు స,ప,గాక, శురి,శుగా, ప్రమ, చద్రై,కైని.

స	రి	గ	.	.	.	మ	ప	.	ద	ని	.	స

అపూర్వరాగం ఉపాంగరాగం. శుద్ధగాంధారం ఉంది గనుక వివాదిరాగం. వక్రజౌడవ సంపూర్ణరాగం. ప్రాచీనరాగం కాదు. త్యాగరాజస్వామివారే ఈ రాగన్ని సృష్టించారు. ఈ రాగమున ఇతర వాగ్గేయకారుల రచనలు లేవు.

సంక్షిప్తరాగాలాపన.

సా । సగారీగమా । మామగగా । గరిరీసా । సానిదాపాసా । పాసారిరిసా । గా।గా రిగమా । పాసనిదపమగామా । పససనినిదాదప । పమగరిగామా । పాసా । పాసా రిసరీరీ। గారిగమా। గమపమగరీసా । సానీదా। పసనిదప। పనిదప। మదపమగా। గామపమగా। రీసా। సారిరిసనిదపాస్తా రీరీరీ,రిసపా।

రచన

నాయెడవంచన సేయకురా ఆది త్యాగరాజు.

నవనీతం, (నభోమణి)

నవనీతం 40వ మేళకర్త 7వ ఋషిచక్రంలో 4వరాగం భూప్రస్తారం. సంపూర్ణం వివాది.

పూర్వాంగం వివాది(శుగ) ఉత్తరాంగం సంవాది. స్వరస్థానాలు స,ప, గాక, శురి, శుగ. ప్రమ, చద్రై, కైని.

స	రి	గ	.	.	.	మ	ప	.	ద	ని	.	స

పూర్వాంగంలో శుగ ఉండటం చేత వివాదిరాగం.

గమపదనిసా | నిదపమగమాగాసరిస | పమగాసరిస | దనిసరిసా | గమపమగా | నరిసాగామపామ| అనేప్రయోగాలు శ్రావ్యంగా, సులభంగా, వివాదిత్వం లేకుండా ఉంటాయి.

వేంకటముఖి వారి సంప్రదాయంలో (సంప్రదాయప్రదర్శిని ప్రకారం) దీనిని నభోమణి అంటారు.

మూర్ఛన సగరిమపదనిస| సనిదపమగరిస రాగాంగం సంపూర్ణం, షడ్జగ్రహం, ఎల్లప్పుడు పాడదగును..

రచనలు

1. లక్ష్యగీతం హేరంబ త్రిపుట వేంకటముఖి.
2. చిట్టతానం
3. కృతి నభోమణిచంద్రాగ్నినయనం త్రిపుట ముద్దుస్వామి దీక్షితర్
4. సంచారి మఠ్య సుబ్బరాయదీక్షితర్

జన్యరాగాలు

1. నభోమణి సరిసరిమపస| సనిదపమగరిస
2. నవరసకుంతలి సమపదనిస| సనినపదమగరిస
3. నాగవేళావళి సరిగమదస| సనిదమగరిస

నవరసకన్నడ

నవరసకన్నడ, 28వ మేళకర్త .హరికాంభోజ జన్యం

మూర్చన

ఆరోహణ సగమపసా

అవరోహణ సనిదమరిసా

స్వరస్థానాలు స,ప,గాక, చరి, అంగా, శుమ, చద్రై, కైని

స	.	రి	.	గ	మ	.	ప	.	ద	ని	.	స

ఉపాంగం వర్జ్యరాగం, ఆరోహణలో రి,ద,ని లేవు అవరోహణలో, ప లేదు స్వరాంతర షాడవరాగం

అవరోహణలో గాని ఆరోహణలోగాని నాలుగు స్వరాలే ఉంటే దాన్ని స్వరాంతరం అంటారు. ఈరాగంలో ఆరోహణలో నాలుగు స్వరాలు ఉండటం విశేషం స్వరాంతరం చాలా అరుదుగా ఉంటుంది.

ఈరాగం క్రియాంగ రాగాలకోవలోకి వస్తుంది. వీరరస ప్రధానమైనది. దీనికి నిర్దిష్టమైన రూపం ఉంది. కంపవిహీనరాగం. గాత్రంకంటేకూడా వాద్యం మీద ఈరాగం విశేషంగా రాణిస్తుంది.

వాది స

సంవాదులు స-మ; స ప; మ స; ప స; ని-మ; ప రి;

జీవస్వరాలు స,గ,ప,ని.

గ్రహన్యాసాదులు స,గ,ప.

రాగం పాడటం బాగుండదు. వాద్యంమీదన వాయించవచ్చు. మధ్యమకాలందురిత కాలల్లో రాగం బాగుంటుంది.

రచనలు

నినువినానామదెందు రూపకం త్యాగరాజు.

నళినీకాంతి

నళినికాంతి రాగం 29వ మేళకర్త ధీర శంకరాభరణజన్యంర్యం
మూర్ఛన

ఆరోహణ సగరిమపనిసా సనిపమగరిసా

స్వరస్థానాలు స,ప,గాక, చరి;అంగా; శుమ;కాని ఉపాంగం, వర్జ్యరాగం మూర్ఛనలో 'ద' లేదు. వక్రషాడవషాడవరాగం. రక్తిరాగం. అర్ధకంపితరాగం. అనగా ఎక్కువగా గమకం ఇవ్వనక్కరలేదు. గమకరాగంకాదు.. వరీకరాగం. స్వరాలు శుద్ధంగా (plain) పడితేనే రాగచిత్రాన్ని బాగా చిత్రీకరించవచ్చు చాలా రక్తిరాగాలకు త్యాగరాజస్వామి రూపం, గౌరవం ప్రసాదించారు. అట్లాంటిరాగాల్లో ఇది ఒకటి.

స్వరస్థానాలు

స	.	రి	.	గ	మ	.	ప	.	.	.	ని	స

గమగంగా మూర్ఛన

ఆరోహణ

స గ గరి మ ప సని సా

స గ రి మ ప ని సా

అవరోహణ

స సని ప పమమా గ గరి రిససా

స ని ప మ గ రి స

రాగాలాపన స్వరకల్పనమాత్రం చాలాసేపు పాడవచ్చు నెరవు తానం పల్లవి పాడడం ఆచారంలేదు కాని పాడగలిగితే పాడటానికి అవకాశం ఉన్న రాగంమంద్ర మద్యతార స్థాయిలో మధ్యమ దురిత కాలాల్లో పాడవచ్చు.

వాది స

సంవాదులు స–ప; రి–ప; స–మ   గ – ని; ప–సా; మ–స;

అన్నిస్వరాలు గ్రహ, అంశ, న్యాసస్వరాలే.

సంక్షిప్తరాగాలాపన.

గారీమపా | మపనీపా | మమగరీ | మాగారీసా | నిపనిసగరీ | నిసగారిమాపా | మ
నీమామగగారి రిసా | గారీమాపానీసానీపా నీసా | సనిపా నిసా | సాసాగారీ వ
గారిససానిసా | పనిసాగారీమాగారిససా నిసగారిమపమగ రిసా | నిసగరిస నిః
పనిసరినిసా | పానిమపా మగగారిసా నిసగరిసనిపా నిసరీససా..|

రచనలు

1. మనవి ఆలకించరా ఆది త్యాగరాజు

2. శిరిశిరక్కుమేని త్రిపుట అరుజగిరినాధర్

3. నీ పాదమేగతి రూపకం జి.యన్. బాలసుబ్రహ్మణ్యం

నాగగాంధారి

నాగగాంధారి 20వ మేళకర్త నఠభైరవి జన్యం

మూర్ఛన

ఆరోహణ సరిమపనిదమపనిసా

అవరోహణ సనిదపదమగరిగస

స్వరస్థానాలు స,పగాక, చరి.సాగా శుమ, శుధై, కైని.

స	.	రి	గ	.	మ	.	ప	ద	.	ని	.	స

ఉపాంగరాగం వర్జ్యరాగం ఆరోహణలో 'గ' లేదు వక్రషాడవ

వక్రసంపూర్ణం

వాది స.

సంవాదులు సప; సమ; రిప; గ–ద; గని; మ–ని; మ–స; ప–స;

జీవస్వరాలు స,మ,గ,ప,ద,ని

గ్రహన్యాసాలు స,ప,రి,మ

చిన్నరాగం రాగాలాపన మొదలైన మనోధర్మసంగీతరీతులకు అనుకూలమైనరాగం కాదు. కృతి మీద ఆధారం అయినరాగం.

రచనలు

సరసిజనాభసోదరి రూపకం దీక్షితర్

' ''' ' ౨

ఈ రాగం 28వ మేళకర్త హరికాంభోజ జన్యం

ఉపాంగరాగం వర్జ్యరాగం, రిషభం,. నిషాధం వర్జ్యం ఔడవరాగం

మూర్ఛన

ఆరోహణ స̣గమపదస

అవరోహణ సదపమగస

స్వరస్థానాలు స,ప,గాక అంతరగాంధారం, శుద్ధమధ్యమం. చతుశృతి ధైవతం,

స్వరస్థానాలు

స	.	.	.	గ	మ	.	ప	.	ద	.	.	స

ఈరాగం మధ్యమం గ్రహం చేస్తే హంసధ్వని వస్తుంది.

నాగస్వరావళి స .. .. . గమ . ప . ద .. స

హంసధ్వని ప . . . నిస . స . రి . గ

రక్తిరాగం. అపూర్వరాగం అన్నివేళలా పాడవచ్చు. మూడుస్థాయిలులోనూ మూడు లయల్లోనూ పాడవచ్చు. భక్తిరసప్రధమైనరాగం.

వాది స; సంవాదులు స-ప; గ-ద; స-మ; ప-స; మ-స;

అన్ని జీవస్వరాలే

నిర్ధుష్టమైన రూపం ఉంది రసభావాలు ఉన్నాయి. శ్రోతలలో ఎక్కువ పరిచయం ఉన్నరాగం కాకపోయినా అందంగా ఉంటుంది.

రాగాలపన మొదలైన అన్ని మనోధర్మసంగీతశాఖలకు అవకాశం ఉన్నరాగం

గమకంగా మూర్ఛన
ఆరోహణ

స గ గాపమ పపసదా దసా
స గ మ ప ద స

అవరోహణ

స దసదా ప పమమా గ గసా
స ప మ గ స

రాగరంజక ప్రయోగాలతో సంక్షిప్తరాగాలాపన.

గామపమమ గాసా । సాగగదసా । దసగమపమగా । మగమపా మగపప మగసా దాసా గమపా । గమపదసదాప । మాగా । గమపాదదపమగా । గమపదసదస దా పమ ; మపదసా సదపమగా । గమపదసా పసదసా । సగమగ సగదసా దసగ మపమగాసా । సగమగసద సగాసా దసదాపమా; గమపామపదా పదసాద సదాప మాగపమగసాసగాదసా పసదసా.।

రచనలు

శ్రీశంకరగురువరం రూపకం.

నాగానందిని (నాగాభరణము)

సారిగానందిని 30 వ మేళకర్త 5 వ బాణచక్రంలో 6 వ రాగం. సంపూర్ణం స్వరస్థానాలు స, ప, గాక, చరి, అంగ, శుమ, షధై, కాని

స	.	రి	.	గ	మ	.	ప	.	.	ద	ని	స

ఇది వివాదిరాగం. పూర్వాంగం శంకరాభరణం స్వరస్థానాలు కలిగి ఉంది. ఉత్తరాంగంలో 'ప' షట్శ్రుతి ధైవతం అనగా కైశికనిషాధం. షధై కాకలినిషాదం వెంటనే పై షడ్జమం పాడటం కష్టం అలవాటు చేసుకోవాలి. స్వరస్థానాలు మీద పూర్తిగా అధికారం రావాలి. ఆ యా నాదాలు మనస్సుకి పట్టాలి. గొంతులో పలికించాలి ఆ సూక్ష్మభేదం గుడమే సంగీత జ్ఞానంలో ఒక అంశం.

పూర్వాంగ ఉత్తరాంగాలు కలిపిపాడాలి. ఇది రాగదశకు చేరుకోలేదు. ప్రతిభతో పాడి లకు రాగాన్ని పరిచయం చేయాలి.

పదాప, నిసరీస సనిస। దాప, నిసరినిసా।

పదపమపా। మగరిసనిస్తా। అని ద, ని, లను విడదీస్తూ పాడితే సులభం. దనిస లు వరుసగా పాడటం కష్టమేగాక, వివాదిత్వం కూడా ఉంటుంది. దీన్ని కూడా అందంగా సుందరంగా పాడుతూ సంగీత రసానికి తోడు అద్భుత రసాన్ని శ్రోతలలో నెలకొల్పవచ్చును. నిలు దీర్ఘాలుగా పాడవచ్చు. నిదనిపదనిసనిదాప మగరిసనిధాప దానిసరిగమపదాపమప దానీ నీదానీదాప దామపాదానీసా మగరిసనిదాప అని పాడగలిగితే అందంగా ఉంటుంది.

ఇది మూర్ఛన కారకమేళం గాంధారాన్ని గ్రహంచేస్తే 44 వ మేళకర్త 'భవప్రియ వస్తుంది. పంచమాన్ని గ్రహం చేస్తే 34 వ మేళకర్త వాగధీశ్వరి వస్తుంది.

వెంకటముఖి సంప్రదాయంలో ఈ మేళాన్ని నాగాభరణము అంటారు. మూర్ఛన సరిగమపనిదనిస సనిపమగమరిస మగరిస రాగంగం సంపూర్ణం షడ్జగ్రహం ఎల్లప్పుడు పాడదగును.

రచనలు

1. లక్ష్యగీతం శ్రీరంగధామ రగణమత్య వెంకటమఖి.
2. చిట్టతానం

3. కీర్తన నాగాభరణం 'నాగభరణం' ఆది దీక్షితర్

4. సంచారి మర్త్య సుబ్బరాయదీక్షితర్

5. సత్తలేనిదినము ఆది త్యాగరాజు.

ఈరాగంలో జన్యం

1. సామంతం సరిగమపదనిస । సనిదనిపమగరిస

2. ప్రతాపకోకిలం దపమపదనిస । సనిపమగస

3. సోమభూపాలం సరిమపమదస । సదనిపమగరిస

4. హంస గాంధర్వము. సరిగమపస । సనిదనిపమరిస

నాటరాగం 36వమేళకర్త చలనాట జన్యం 72మేళకర్తల పథకంలో సరిపోవడం కోసం నాటరాగాన్నే సంపూర్ణంగా చేసి 'చల' అనేపదాన్ని కపటయాది సూత్రానికి సరిపోయేటట్లు చేర్చారు. నాట చాల పురాతనరాగమే. నాట ఘనరాగం ఘనరాగాలు అయిదు అవి వరుసగా నాట, గౌళ, ఆరభి, వరాళి, శ్రీరాగం ఘనం అన్నా మధ్యమకాలం అన్నాతానం అని అర్థం ఈ అయిదు రాగాలు వీణ మీద తానం వాయించడం మొదటినుంచి ఆచారం సంప్రదాయం ఘనంఅంటే అసలు అర్థం గొప్పది ఉదాత్తమైనది. అని అర్థం ఈరాగాలు అయిదు గొప్పవి అవడంమూలంగా ఈ అర్థం కూడా సరిపోతుంది.

మూర్ఛన

సరిగమపదనిస 1.

ఆరో సరీగమపనిస 2.

ఆరో సగమపనిస 3.

అవరోహణ

సనిపమగమరీస 1.

అవ సనిపమరిసా 2.

స్వరస్థానాలు స,పలు కాక

షట్స్రుతి రిషభం; అంతరగాంధారం, శుద్ధమధ్యమం.

స	.	.	రి	గ	మ	.	ప	.	.	ద	ని	స

గమకంలో ఈరాగమూర్ఛన

ఆరోహణ

సరీ, గ మ ప పదా, నిస
రీ గ మ ప ద నిస

సని ప పపమా రీ రిసా
సని ప మ రీ సా

"ఆది నాట అంత్య సురటి" అనే నుడి ఉంది. సంగీతకచ్చేరి ఆరంభం నాటతో ాలి సమాప్తం సురటితో చేయాలి. నాటశుభ్రపదం నాటపాడగానే విఘ్నేశ్వరుడు మన ప్సులలో ప్రత్యక్షం అవుతాడు ఇప్పటికి నృత్య, నాట్య ప్రదర్శనలలో సంగీతనాటకాల్లో ాటతో విఘ్నేశ్వర ప్రార్థనతో ప్రారంభిస్తారు.

వీణమీద ఈఘనరాగతానం వాయిస్తో ఉంటే వినడానికి మనోహరంగా ఉంటుంది.

షట్స్రుతిరిషభం, షట్స్రుతి ధైవతం ఉండడం మూలంగా ఈ రాగాన్ని వివాదిరాగం రు.

ఆరోహణలో రిషభాన్ని ధైవతాన్ని నొక్కి పలికితే ఆవివాదిత్వంపోతుంది.

స సరి గమ ; ప పద నిస

స రి గమ; ప ద నిస అని పలకాలి సరీగమ, పదానిసా అని కూడా ఘంది పాడతారు అదీ అందంగానే ఉంటుంది.

అవరోహణలో ధైవతంలేదు. పమ రీస అన్నప్పుడు పమ సరీ స అని ారు. పమరిసా అని పాడినా బాగుంటుంది.

అవరోహణలో ధైవతం లేదు కనుక ఈ రాగం వర్జ్యరాగం సంపూర్ణ వక్రషా ాగం సనిపమగమరిస అవరోహణ అయితే సంపూర్ణ ఔడవం. సనిపమరిస హణ అయితే ఉపాంగరాగం శుద్ధరాగం. నిర్దుష్టమైన రూప రసాలు ఈరాగానికి యి. వీరరసప్రధానమైనరాగం. దీనిలో ఉండే స్వరాల చేరికను బట్టి.

ఈరాగాన్ని సంగీత కచ్చేరిలో మధ్యను పాడటం గాని విస్తృతంగాగాని. పాడటం బాగుండదు. ఈరాగాన్ని మొదటలోనే బహు కొంచెంసేపు పాడితే బాగుంటుంది. ఘనరాగాలు అయిదు పాడి. పల్లవి ఘనరాగమాలికలో పాడితే బాగుంటుంది.

మధ్యమం తప్ప ఈరాగంలో తక్కిన స్వరాలు అన్నీ అతితీవ్ర స్వరాలు.

ఈ రాగంలో రచనలు తక్కువే. ముఖ్యంగా పదాలు, జావళీలు అసలు ఉండవు ఇది శృంగారరస ప్రధానమైనది కాదు.

వాది స్వరాలు షడ్జమం, పంచమం.

సంవాదులు స–మ; స–ప; రి–ద; గ–ని; ప–స; మ–స;

జీవస్వరాలు స,రి,మ,ప,ని. జీవన్యాసస్వరాలు స,రి,మ,ప,ని.

గాంధార ధైవతాలు గ్రహన్యాస స్వరాలు కావు. మంద్రపంచమంనుండి తార పంచమంవరకు పాడవచ్చు. సాయంకాలం రాగం కాని ఎల్లప్పుడు పాడవచ్చు. మధ్యదృతలయల్లో ఈ రాగం బాగుంటుంది.

రాగంతానం పల్లవి స్వరకల్పన ఈరాగంలో బాగుంటుంది. నైరవు పల్లవిలో చేయవచ్చు. యవచ్చు

రాగరంజక ప్రయోగాలతో సంక్షిప్తరాగాలాపన.

గమపా మా మాగ పమమా రీసా సనిరిసనిపా పాసాసిసరీస సారిగామపానిపమమా గమపనీపసాని నరీససా సానిసారిసనిప పానినిపపమమమ గమపామపనీప పనిసరీనీసనిపా సానిపమరీ ; పమరీసాసాని సారిససనిప పసపా నిసరీసపా.

నాటరాగంలో ప్రసిద్ధకృతులలో కొన్ని

1. జగదానందకారక ఆది త్యాగరాజు (పంచరత్నకీర్తన)

2.స్వామినాథపరిపాలయసుమమం ఆది దీక్షితర్

3.మహాగణపతిం " "

4. నిన్నేభజన " త్యాగరాజు.

నాటకప్రియ. (నటాభరణం)

నాటకప్రియ. 72మేళకర్తల పథకంలో 10వ మేళరాగం. రెండవ నేత్రచక్రంలో నాల్గవరాగం భూప్రస్తారం.

స్వరస్థానాలు స,ర,గి,మ,ప,ది,ని,

స,ప,గాక,శురి,సాగా, శుమ, చద్రైకైని.

స	రి	.	గ	.	మ	.	ప	.	ద	ని	.	స

పూర్వాంగం తోడి, ఉత్తరాంగం ఖరహరప్రియ అని అనుకుంటే పాడటం సులభం.

ఈ రెండురాగాలమిశ్రమంగా కాకుండా ప్రత్యేకరూపాన్ని ఇచ్చి పాడాలంటే పూర్వాంగ, ఉత్తరాంగాల్లో ఉండే స్వరాలతో సంగతులను పాడితే నాటకప్రియరాగంగా ప్రకాశిస్తుంది.

సానిధనీసరిగమా పా। సారిగమాపదనీదప। నిదపమగారి సనీ । గమపదనిసారి సనిదనీ । దపమగా । పమగారి సనిధనిసా ।

వెంకటముఖి వారి సంప్రదాయంలో ఈరాగానికి నటాభరణం అంటారు.

రచనలు

1.గీతం రవితేజా రూపకధ్రువం వెంకటముఖి

2. తానము

3.కృతి విశ్వనాధంభజేహం ఆది ముద్దుస్వామిదీక్షితర్

4.సంచారి మత్య సుబ్బరాయదీక్షితర్

జన్యరాగలు

దీపరము సరిగమపదనిస సనిదనిపమగరిస

మాగధశ్రీ సగరిమపదస సనిపగస

ఈరాగము మూర్ఛనాకొరకము, ఈరాగ, గాంధారము గ్రహము చేసినచో 64 వ మేళకర్త వాచస్పతి మధ్యమము గ్రహము చేసినచో 26 వ మేళకర్త చారుకేశి నిషాధము గ్రహము చేసినచో 23 వ మేళకర్త గౌరిమనోహరి రాగములు వచ్చును.

నాటకురంజ

నాటకురంజి 28వ మేళకర్త హరికాంభోజి జన్యం ఉపాంగం వర్జ్యరాగం అవరోహణలో రిషభంవర్జ్యం భక్తిరసప్రధానమైనరాగం.

మూర్ఛన

ఆరోహణ సరిగమనిదనిపదనిసా

అవరోహణ

1. సనిదమగస "
2. సనిదమపమగసా "
3. సనిదమగరిగమగసా "
4. సనిదమపగరిసా

స్వరస్థానాలు స,ప,గాకచ చతుశ్రుతి రిషభం, అంతరగాంధారం, శుద్ధమధ్యమం. చతుశ్రుతిధైవతం, కైశికనిషాధం.

స	.	రి	.	గ	మ	.	ప	.	ద	ని	.	స

గమకంగా మూర్ఛన

అవరోహణ

సా సరి గమ మని ద దని నిప ద దని నిసా

స రి గమ ని ద ని ప ద ని సా

అవరోహణ

స సస నిద మప మగ స

స ని ద మ గ స

అవరోహణ విషయంలో అనేక అభిప్రాయాలు విద్వాంసులలో ఉన్నాయి. అన్ని అభిప్రాయాలు: కూడా రాగభావాన్ని చిత్రీకరించటానికి తోడ్పడేవిగానే ఉన్నాయి .

"సదపగమపగరిసా". అనే ప్రయోగం మూర్ఛనకి భిన్నంగా ఉంది. దీనిని రాగ చివరగా పాడటం సంప్రదాయం.

"నీదపదనిదామ గామపగరిన" "రిగమపమగ' "నీసదనిపదాపమ" పదనిసద పగమపగరిన" ఇవి అన్ని నాటకురంజి ఆది తాళవర్ణంలోనివి.

ఈ వర్ణంపాఠం చేస్తే రాగం చక్కాగా అవగాహన అవుతుంది. ఈరాగాన్ని ఉప ప్రధానరాగంగా విద్వాంసుని ప్రతిభను బట్టి ముఖ్య రాగంగా కూడా కచ్చేరిలో పాడవచ్చు. రాగం తానం పల్లవి నెరవు స్వరకల్పన పాడటానికి ఈ రాగానికి మంచి అవకాశం (Scope) ఉంది. సొగసైన రాగం. నిర్దుష్టమైన రూపం, రసం, భావం ఉన్నరాగం, అపూర్వ రాగాలకోవలోకి వస్తుంది. ఒక సంగీతానుభూతిని కలుగజేసే రాగం ఇది. ఈ రాగం 'నాట' కురంజి అనేరెండు రాగాలుపేర్లకలయక, కాని ఆరెండురాగాలభావం ఏమాత్రం ఈరాగంలోలేదు. ఈరాగానికి ప్రత్యేకమైన ఒక విలక్షణ మైన అనుభూతిఉంది .

మధ్య, ద్రుతలయల్లో, మంద్రమధ్య, తారాస్థాయిల్లోఈరాగం రాణిస్తుంది. కళాత్మకమైన, కల్పన, విధ్వత్ ధర్మమైన సంప్రదాయ అవగాహన కావాలి ఈరాగం పాడటానికి; విన్యసించి పాడటానికి

వాదిస్వరాలు స. ప.

సంవాదులు స ప; రి ప; గ ద; మ ని; మ స; మ స; రి ద;

జీవస్వరాలు అన్నీ జీవస్వరాలే

'రి''గ' లు తప్ప అన్ని గ్రహన్యాసస్వరాలే.

గ,ద,లకు గమకాలు లేవు.

రంజక ప్రయోగాలతోకూడిన సంక్షిప్తరాగాల్లాపన

మగాసారిసనిధ్దనీస్తా । మగసరిగామగమా। మానీదా మాపమగసా। గమనిదనిపద నిసా । సనిరిసనిదదసనిసమా మా గమప మాప మగసా । సానీనిదదా। నిదప దనీదా । దామా । నీదానిసా । దనిసారిసనిదనీ; । దనిసారిగమాగసా। నిసరీగ రీసారీసనిదనీ । దనిసరీగామపమగసా । నీసమాగసా । సారీసనిదనీ। దనిసరీగామా . రీగా మా సగ । గామరి । రీసా । దనిసరిగమపగరిసా । దనిరిసదపా। గమపగరిసా సారిసనిద । నీసా.

గ

రచనలు

1. చలమేల తానవర్ణం ఆది
2. మనసు విషయ ఆది త్యాగరాజు
3. నీదుమూర్తిని కనుగొని ఆది పట్నసుబ్రహ్మణ్య అయ్యర్

నాదనామక్రియ

నాదనామక్రియ 15వ మేళకర్త మాయామాళవగౌళ జన్యం.
నిషాదాంత్యరాగం.
మూర్ఛన
ఆరోహణ సరిగమపదని
అవరోహణ నిదపమగరిసనిసా
స్వరస్థానాలు స,ప,గాక, శురి; అంగా; శుమ; శుధై; కాని

స	రి	.	.	గ	మ	.	ప	ద	.	.	ని	స

వాదిస్వరాలు స,ప.

సంవాదులు స–ప; రి–ద; గ–ని; స–మ;

జీవస్వరాలు, స,మ,ని.

అన్ని స్వరాలు గ్రహన్యాసస్వరాలే

ఉపాంగం. జానపద సంగీతంనుండి శాస్త్రీయసంగీతానికి క్రమపరిణామంలో చేర్చబడింది. కరుణ రసప్రధానమైనది. ఉదయం సాయంకాలం పాడతగినది. దీని మండలం యొక్క నిడివి " నిసరిగమపదని" (Range) షడ్జమంమీదగాని మంద్రనిషాదం క్రిందగానీ పాడితే మాయామాళవగౌళ రాగం అవుతుంది. నిషాధాంత్య ధైవతరీత్యా పంచమాంత్యరాగాలు జానపద సంగీతం నుండి శాస్త్రీయ సంగీతంలోకి చొప్పించబడినవే. జానపద గీతాలు నాదనామక్రియరాగంలో చాలా హృద్యంగాఉంటాయి. పల్లె ప్రజల అమాయకత్వం ఈ రాగంలో గల పాటల్లో ప్రతిబింబిస్తుంది.

ఆరోహణ
స సరీసరి రిమాగమప పదపద దసాని)

స రి గమ పద ని

అవరోహణ
సనిపని పద ప పమమా మగమగ సరి సా

ని దప మ గ రి సా

ఈ రాగం పాడినప్పుడు మధ్యమశృతి చేసుకొని పాడాలి. అనగా నియమించుకొనిన శృతికి మధ్యమాన్ని షడ్జమంగా చేసుకొని పాడాలి. పాడితే రంజకంగా ఉంటుంది. తారస్థాయి షడ్జమం పైని ప్రస్తారంలేదు కనుక మధ్యమం చేస్తే పైన వినిపించి ఆకర్షణీయంగా ఉంటుంది. కచ్చేరీలో, ఒకరాగంగా రాగాలాపన,, స్వరకల్పన, నెరవు, తానం, పల్లవి మొదలైనవి చేయరు.. కాని చేయవచ్చు ఆక్షేపణ లేదు. తానంపల్లవి కాకపోయినా రాగం స్వరకల్పన చేయవచ్చు. ఇంతపరాకా అనేకృతి నాదనామక్రియలో ఉంది. పెద్దవిద్వాంసులు దినిలో రాగం, నెరవు, స్వరకల్పనవేయడం కద్దు. రాగమాలికలో ఒకరాగంగా బాగుంటుంది.

సంక్షిప్తరాగాలాపన.

సారిమామామాగమప మాపమగరీరిగరిసనిసా। సరీగమపమగమాగరిసని। సారిని। సరిగమా పగమాగరీ। పమగరి రిగరీసా। సరిగమాగరిమాగమపా। మమపదపాదమపగమాగ। రీగమప దపదమాపా। గమపదనీదాపా। మపదానీపదమ పా। గమపదనీదపమ। గమపదదపమా గమదాదపమా। మగపమగమాగరిసని। సారిగారిగామగపమగరీ। పమగరీ:: రిగా రిసనిసా.

రచనలు

1. ఇంత పరాకా
2. ఏ తీరుగనను ఆది రామదాసు
3. పయ్యెదపై త్రిపుట క్షేత్రయ్యపదం.

నాదవరాంగిణి.

22వ మేళకర్త ఖరహరప్రియ జన్యం.

మూర్ఛన
అరోహణ స ప మ ని ద ని స

అవరోహణ స ప ని ద ప మ గ రి గ స
స్వరస్థానాలు స,ప,గాక, చరి, స్గా, శుమ చద్వై, కైని

స	.	రి	గ	.	మ	.	ప	.	ద	ని	.	స

ఉపాంగరాగం. అపూర్వరాగం. వర్జ్యరాగం ఆరోహణలో రి.గ వర్జ్యం ఉభయవక్ర జౌడవ సంపూర్ణరాగం ఉభయవక్రం ఉంటే రాగం స్వరకల్పన మొదలైన మనోధర్మ సంగీతానికి అనుకూలంకాదు. కృతి కూడా అంతంతమాత్రంగానే ఉంటుంది. విస్తృతంగా పాడటానికి వీలుఉండదు. హద్దులు ఎక్కువగా ఉంటాయి. గమ కం కూడా తగ్గిపోతుంది.

గ్రహస్వరం స
వాదిస్వరాలు రి,గ,ద.ని
సపమప, గరిగస, నిదనిస, ప్రయోగాలు రాగరంజకాలు
సంవాదులు స–ప; స–మ; మ–ని; ప–స; మ–స;

ఈ రాగం త్యాగరాజస్వామి వారి సృష్టే. ఈరాగం విద్వాంసులుకూడా వినిఉండలేదు అనడం అతిశయోక్తికాదు. దీనిలో త్యాగయ్యవారి రచన తప్ప ఇంకే ఇతరరచనా లేదు. ఈరచనకూడా వినపడటం లేదు.

వాద్యం మీద ఈరచన బాగుంటుందేమో. ప్రయత్నం చేయవచ్చు.
రచన
కృపాలవాలకలాధర ఆది.

నామనారాయణి (నామదేశి)

నామనారాయణి 50వ బ్రహ్మచక్రంలో రెండవమేళం శ్రీ ప్రస్తారం. సంపూర్ణం సువాదిరాగం

స్వరస్థానాలు స.ప.గాక, శురి, అంగా, ప్రమ, శుని, కైని.

స	రి	.	.	గ	.	మ	ప	ద	.	ని	.	స	

పూర్వాంగం కామవర్ధిని ఉత్తరాంగం తోడి స్వరాలు కలిగిఉంది. పూర్వాగం, ఉత్తరాంగం కలుపుతూపాడాలి.

వాది, సంవాదులు, గ్రహన్యాసస్వరాలు ఈరాగానికి లేవు కారణం ఇది రాగ స్థాయికి చేరుకోలేదు. రాగాంగా రూపొందే స్థితి ఈ మేళానికి ఉన్నది. కృతులు రచింపబడాలి అవి మంచివి పెద్దవి రసవంతమైనవి అయిమంచి విద్వాంసుల! నోటిలోనూ శ్రోతల చెవులలోనూ బాగాపడాలి. అప్పుడుఈ మేళం రాగం అయ్యే అవకాశం ఉంది

వెంకటమఖి సంప్రదాయంలో ఈ రాగం 'నామదేశి'

మూర్చన సరిగమపదనిస సనిదపమగరిస

రాగాంగం, సంపూర్ణం, షడ్జగ్రహం, ఎల్లప్పుడుగానము సేయదగును.

ఈ రాగ మునకు'నర్మద' అని ఇంకొక పేరు కూడాకలదు. సరిగపదస; పనినిస్సా, సదపమగ, అనునవి విశేషప్రయోగములు.

రచనలు

1.లక్ష్యగీతము, ఆరాతరక్షక త్రిపుట వెంకటముఖి.
2.కృతి నర్మదాకావేరి త్రిపుట, ముద్దుస్వామి దీక్షితర్
3.సంచారి ఏక సుబ్బరాయ దీక్షితర్.

జన్యరాగమూర్ఛనలు

1. నర్మద సరిగమదనిస సనిదమపమగరిస

2. మందారి సరిగమపనిస। సనిపమగరిస

3. ప్రతాపము సగమపదనిస। సనిదపమసరిస

4. మధుకరి సరిగమపదనిస। సనిదపమగరిస

5. గౌరిమారవ సరిమపదస। సనిదపమగరిగస

6. నవరసగాంధారి సరిగమపమదనిస। సదపమగరిగస

7. మేచకన్నడ సమపదనిస। సనిదపమగస.

నాయకి

నాయకి 22 వ మేళకర్త ఖరహరప్రియజన్యం.

మూర్ఛన

ఆరోహణ సరిమపదపసా

అవరోహణ సదనీదపమరిగారిస

ఉపాంగం, ఉభయవక్ర ఔడవ సంపూర్ణం అరోహణలో గాంధారనిషాదాలు వర్జ్యం

స్వరస్థానాలు స, ప, గాక చరి, సాగా, శుమ, చద్రై, కైని

గమకంగా మూర్ఛన

అరోహణ

స రి రిమ ప ద ప సా శుమ; చధై ; కైని.

స రి మ ప ద ప సా

అవరోహణ

స సద దానిన దాని ప పమ మరి రీగమ రిగరిస
ప ద నీ ద ప మ రి గా రి స

అవరోహణలో నిషాధగాంధారాలు దీర్ఘాలుగా ఉన్నాయి.

ఇవే జీవస్వరాలు కూడాను.

స్వరస్థానాలు

స	.	రి	గ	.	మ	.	ప	.	ద	ని	.	స

వాదిస్వరాలు

స,. ప,

సంవాదులు స . ప : స మ; రి ద; రి ప; గ ని; ప మ; మ

గ్రన్యాసాలు స, రి, మ, ప, ద.

గాంధారనిషాధాలు గ్రహన్యాసస్వరాలు కావు. కాని, జీవస్వరాలు.

గాంధారం, నిషాధం. కోమలమైనరాగం చిన్నరాగం, దర్బారు, నాయకి కవలరాగాలు దర్బారు, అన్న నాయకి చెల్లెలు దర్బారు, పురుషరాగం, నాయకి, స్త్రీ రాగం దీనిగాంధార నిషాదాల గమకాలు ప్రత్యేకంగా ఉన్నాయి. ఈ గమకాలకు స్వరం పైన గమక మూర్ఛనలో ఉదహరించబడింది అలాగే పలకాలి. నాయకి పాడటం కష్టం. బా గా రాగ అవగాహన సూక్ష్మదృష్టిఉంటేగాని సరియైన నాయకి రూపం రాదు. నిర్దుష్టమైన రూపం ఉంది. రసం ఉంది. శృంగారరస ప్రధానమైనది. నాయకి అనడంలోనే ఇది స్త్రీరాగం అని, దీనికి కోమలమైన స్త్రీలక్షణాలు ఉన్నాయి అని వెల్లడి అవుతుంది. కోమల గాంధార నిషాధలే ఈ లాలిత్యాన్ని ప్రస్ఫుటం చేస్తున్నాయి. రాగాలాపన, స్వరకల్పన చక్కగా కొంత సేపు చేయవచ్చు. నెరవు తానం పల్లవి పాడటానికి అనువైనరాగం కాదునాయకి. ఎక్కువ అవకాశం లేకపోయినా ఇది చాలా సుందరమైన శ్రావ్యమైన, స్నిగ్ధసుకుమారమైనరాగం మధ్యమ, ద్రుతకాలాలో మంద్ర పంచమంనుండి తార పంచమంవరకు రెండుస్థాయిలలో సాయంకాలం ముఖ్యంగానూ ఎల్లప్పుడూ పాడేరాగం నాయకి.

రాగరంజక ప్రయోగాలతో సంక్షిప్తరాగాలాపన.

సా రీపమదపమరి రిగారిసా । రిసనిసా । పదాపసా । రిమపామరి। రిమపదనీద పమరీ । రీసరిసా రిగరి రిగారిరీసా । రిమపదాప । పాదనీదాపపా పాదప మ పదాప । సా, ప । పాదనీదపమరి రిగారిరీసా । నిసరిమపదాపసా । మపదాపరీసా। నపాసానిరీసా రీ; సారినసరిగర రీగారిరిసా । రీపమమారి రీగారీసా । రీస దా । దపసాని సదా । దపాసనిరీసా । సారిస నిసాదపదాప । సాప ।పాదనీ దపమరి రీగారీసా। సనిసా పదాపసానిరీసా;;

చనలు

. కనుగొనుసౌఖ్యము రూపకం త్యాగరాజు.

. నీభజనగాన ఆది "

. దయలేనిబ్రతుకేమి చాపు "

నారాయణి

నారాయణి, 28 వ మేళకర్త హరికాంభోజి జన్యం.

మూర్ఛన

ఆరోహణ సరిమపదస

అవరోహణ సనిదపమరిస

స్వరస్థానాలు స, ప, గాక చరి, అంగా ; శుమ ; చద్రై ; కైని.

స		రి	.	.	మ	.	ప	.	ద	ని	.	స

ఉపాంగం వర్జ్యరాగం ఆరోహణలో గాంధార మధ్యమాలు అవరోహణలో గాంధారం వర్జ్యం ఔడవషాడవరాగం.

వాది స

సంవాదులు స - ప ; స మ; రి షరి ద; మ ని; ప న; మ స ;

క్రమకంగా మూర్ఛన

ఆరోహణ

స రి రిమ ప ద దని సా స రి మ ప ద ని సా

అవరోహణ

స ననిస ద ప మ మరి రిసా, స నీ ద ప మ రి సా

జీవస్వరాలు స, ప, మ

నిషాధం తప్ప అన్ని గ్రహన్యాసస్వరాలే. అపూర్వరాగాల్లోకి వస్తుంది. పెద్ద స్థిష్టరూపం ఉన్నది కాదు. రసాన్ని నిర్ణయించడం కూడా కష్టం కరుణ భక్తి కొంచెం వ్యక్తం చేస్తుంది. పదసానిదసా నిదదపమరిమరిసనిదసా అనే ప్రయోగాలలో రాగాలాపన, స్వరకల్పన చేస్తేచాలు తక్కిన మనోధర్మ సంగీత శాఖలు పాడక్కర్లేదు. పాడలేరు అనికాదు. కాని దీనికి నిర్దుష్టమైన రూపం శ్రోతలలో ఇంకా కలుగలేదు కనుక కొంచెంసేపు పాడితే రక్తిగానే ఉంటుంది.

ాలాపన

ానిదపా | మదపమరీరీస | సారిమరినినిదసా | సారీమారిరీసా
ాదదాపమామా | రిమపదసా నీదా | పదసా రిమారీసా | సారీసనీదా
ాపమా | మదపమరీరీ | సారిపమరీసా | సారిసనీదసా. |

నన్ను ఆది త్యాగరాజస్వామి.

నారాయణగౌళ

నారయణగౌళ 29వ మేళకర్త ధీరశంకరాభరణ జన్యం. ఉపాంగరాగం,రా గ ఘనరాగం.ద్వితీయ ఘనరాగ పంచకంలో ఒకటి.

మూర్ఛన

ఆరోహణ

సరిమపనిదనిసా

అవరోహణ సనిదపమగరిగరిసా

స్వరస్థానాలు స,ప,గాక, చరి;అంగా;శుమ;చద్రై;గకైని.

స	.	రి	.	గ	మ	.	ప	.	ద	ని	.	స

క్రమకంగామూర్ఛన ఆరోహణ

స రి రీపమ ప పని ద దని నిసా

స రి మ ప ని ద ని సా

